
# నవభూమి

## జిల్లా అనుబంధం

07 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in

# క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సీఎం కప్ పుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం, నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 06:** క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ పుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ పుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఆధ్వర్యంలో 12న జాబ్ మేళా

- ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**భద్రాచలం జనవరి 6 నవభూమి ప్రతినిధి:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు,



ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 8179925586, 6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం నివారించవచ్చు, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 336,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్స హించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమఅధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు


## ట్రాక్టర్ కాలువలోకి దూసుకెళ్లి కౌలు రైతు మృతి 6





## కాచిరాజుగూడెంలో అక్రమ ఓట్లు నమోదు చేస్తున్న బీఎల్ఓలు 8





## ఆధునిక తెలుగు కవిత్వ అద్భుత ప్రక్రియ 'హైకూ' ప్రముఖ కవి 7




# సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

■ రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి

■ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌సిడి. క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 06:** సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు. అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

■ గ్రౌండ్ లెవెలింగ్ చేసి వెంటనే ఎర్ర మట్టి వేయాలి

■ వర్షపు నీరు నిల్వకుండా డ్రైయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు

■ వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫుట్‌బాల్ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రఘునాథపాలెం,నవభూమి, ఫిబ్రవరి 06:** ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్దం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గార్డెనింగ్ ఫెస్టివల్‌లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌కు ఉత్తమ గార్డెనింగ్ అవార్డ్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 6:** రాష్ట్ర ఉద్యాన శాఖ ఈ నెల 4న నిర్వహించిన గార్డెనింగ్ ఫెస్టివల్ లో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఉత్తమ గార్డెనింగ్ అవార్డ్ ను అందుకుంది. అవార్డ్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా ఉద్యానవ అధికారి ఎం.వి. మధుసూదన్ కు గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో అందజేశారు. ఈ సందర్భంగా సెరికల్చర్ డిడి ముత్యాల రావు, ఉద్యాన సాంకేతిక అధికారిణి వి. అనితశ్రీ, ఉద్యాన అధికారిణి సి. అపర్ణ, సిబ్బంది హసీనా తదితరులు ఉన్నారు.

## కెరీర్ గైడెన్స్‌పై సంపూర్ణ విశ్లేషణ



**రామవరం ఫిబ్రవరి 6 నవభూమి:** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల సిద్ధపాటు, పదో తరగతి ప్రాముఖ్యత- పదవ తరగతి అనంతరం ఉండే సకల చదువులు, ట్రైనింగ్ ల గూర్చి పూర్తి అవగాహన హెచ్ ఎం ప్రభు దయాల్ కల్పించారు. ప్రతి వ్యక్తి విద్యా జీవితంలో పదో తరగతి మొదటి మైలురాయి వంటిది. కావున పూర్తి శ్రద్ధ శక్తులతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధపడితే మంచి ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల దీవెనలతో వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా ఇష్టమయ్యే రీతుల్లో కొద్దికాలం శ్రమిస్తే అద్భుత ఫలితాలను సులభంగా సాధించవచ్చన్నారు. కెరీర్ గైడెన్స్ వివరణను ఫ్లో చార్ట్ ద్వారా విశ్లేషించారు. పాఠశాలలో ప్రత్యేకంగా అందించిన స్టడీ మెటీరియల్, రోజువారి ప్రత్యేక ప్రశ్నలను అర్థం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రభావాలకు, ఆవేశాలకు లోను కాకుండా మనో నిబ్బరంతో స్థిర నిశ్చయంతో చదవాలన్నారు. దీనికై సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. సబ్జెక్టు విషయాల్లో ఏవేని సందేహాలు వస్తే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తరగతి ఇంచార్జి టీచర్లు, సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

## లెప్రసీ కాలనీలో ఎన్‌ఎల్‌ఈపి ప్రోగ్రాం

### కుష్టు రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 6:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల లెప్రసీ కాలనీలో ఎన్ఎల్ఈపి (నేషనల్ లెప్రసీ ఇరాడికేషన్ ప్రోగ్రామ్)ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కుష్టు రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సైదులు, పారామెడికల్ ఆఫీసర్ భోజ్యనాయక్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ యుగంధర్, నోడల్ పర్సన్ సుధాకర్, ఎన్ హెచ్ ఎండి పిఓ దుర్గ, ఆశాలు లతా, అన్నామని, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణాభివృద్ధి శాఖలోని నియామకాలపై స్పష్టతనివ్వాలి

## మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి యాకూబ్ పాషా



**పాల్వంచ ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ క్రింద స్థాపించబడినట్లు చెబుతున్న నేషనల్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ రీక్రీయేషన్ మిషన్ (ఎన్.అర్.డి.ఆర్.ఎం) అనే సంస్థ పరిధిలో ఉమ్మడి రాష్ట్రాల్లో నియామకాలు చేపడుతున్నట్లు వచ్చిన ఉద్యోగ ప్రకటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టతనివ్వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత రెండు రోజుల నుండి పలు దినపత్రికలలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని పలు విభాగాల్లో 13,762 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఉద్యోగ ప్రకటనలు రావడంతో స్పందించిన నిరుద్యోగులు ఈ ఉద్యోగాలకు ఆన్లైన్ చేసుకోవటానికి ఒకపక్క సిద్దమవ్వగా, మరో పక్క ఈ ఉద్యోగ నియామక నోటిఫికేషన్ ఫెక్ అని పలు పత్రికా సంస్థల ద్వారా సోషల్ మీడియా వేధికగా ప్రకటనలు వస్తున్నాయని, ఈ నియామకాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ చేసి స్పష్టతనిచ్చి నిరుద్యోగులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, లేని యెడల రాష్ట్రంలోని నిరుద్యోగుల వివరాలు సైబర్ నేరగాళ్ళ పరిధిలోకి వెళ్ళే ప్రమాదముందని హెచ్చరించారు.

# తునికాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి

## సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు




**భద్రాచలం జనవరి 6 నవభూమి ప్రతినిధి:**-భద్రాచలం ఏజెన్సీలో తుని కాకు టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడారు. గిరిజనుల రెండవ పంటైన తునికాకు సేకరణ ఈ ప్రాంత ఆదివాసీలకు ఆదాయాన్ని సమకూరుస్తుందని, పిల్లాపాపలతో అడవి బిడ్డలు తునికాకు సేకరించుకొని ఆదాయాన్ని వెనకేసుకుంటారని అన్నారు. అలాంటి తునకాకు సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నేటికి కూడా టెండర్లు పిలవలేదని, ఇప్పటికైనా టెండర్లు పిలిచి అదును దాటకముందే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత నాణ్య మైన తులికాకు లభ్యమవుతుందని, పనులు ఆలస్యం కావడం వలన నాణ్యత తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణ పై దృష్టి సారించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మా రెడ్డి శివాజీ, సీతారామరాజు, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు

# తక్కెళ్ళపాడులో వివాహిత ఆత్మహత్య

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 7:** మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వివాహిత ఐలూరి శ్రీలత(33)ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటుచేసుకుంది.ఎస్సైవెంకటేష్ తెలిపిన వివరాలు శ్రీలత గత కొన్ని రోజుల నుండి కడుపునొప్పితో బాధపడుతూ భరించలేక చనిపోవాలని నిర్ణయించుకొని గురువారం ఉదయం తన ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని, మృతురాలికి భర్త,ఇద్దరుకుమారులు ఉన్నారని తెలిపారు.తల్లాడ మండలానికి చెందిన మృతురాలి తండ్రి శీలం బ్రహ్మ నందరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపం

■ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**చర్ల ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆర్థిక విధానాలు వేగంగా అమలకు ఉతమిస్తూ బడ్జెట్ రూపకల్పన జరిగిందని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు దేశ ప్రజలకు వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్న విధానాలు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ 26 కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టిందని వాటిని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయకరంగానికి సంబంధించిన నల్ల చట్టాన్ని రద్దు చేయాలని రైతులకు సంబంధించి భారతదేశం కార్మిక వర్గాని కార్మికుల శక్తిని కారుచౌకగా పెట్టుబడుదారులు దోసి పెట్టి కార్మికులను కట్టు బానిసలుగా నిలబెట్టేందుకు రూపొందించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు ఎటువంటి బడ్జెట్ విభజన హామీలో భాగంగా ఎటువంటి బడ్జెట్ కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం బిజెపి నిర్లక్ష్యానికి నిదర్శనమని కార్పొరేట్ ప్రైవేటీకరణ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీస్తున్నదని ఖనిజ సంపదను కార్పొరేటర్లకు కట్టబెడుతూ దేశ సంపదను ఒక వర్గానికి పెంచి పోవోచిస్తున్నదని ఇది దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే కుట్రని పార్లమెంట్ ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వేలో బట్టబయలు అయిందని అడ్వైజర్ ఉండే వ్యక్తి రూపొందించిన రిపోర్టు సైతం పరిగణలోకి తీసుకోకపోవడం విడ్డూరంగా ఉన్నదని సరుకు ధరలు ధరలు పెంచడం వలన కొనుగోలు శక్తి భారం తగ్గిందని ఉద్యోగ ఉపాధి కల్పన కార్మికుల సంక్షేమం లేకపోవడం కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేక చట్టాన్ని తీసుకొస్తూ భీమా రంగంలో ఎఫ్ఐడీలను పెంచడం జాతీయ బీమా సంస్థను బలహీనపరచడమేనని తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ రైల్వే బడ్జెట్ కేటాయించలేదని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోంది నారాయణ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘ నాయకులు కారం నరేష్ వరదల వరలక్ష్మి సిఐటియు నాయకులు పామర్ బాలాజీ ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పొడుపుకంటి సమ్మక్క తాటి నాగమణి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బందెల చంటి షారోను తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చెల్లించాలని ధర్నా

■ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణకి వినతి

■ సిఐటియు నాయకులు ఏంబి నర్సారెడ్డి





**భద్రాచలం జనవరి 6 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు గత ఐదు నెలలుగా ఇవ్వకుండా వాళ్ల కడుపులు మాడుస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చర్యలను నిరసిస్తూ ఏరియా హాస్పిటల్ ముందు శానిటేషన్ ,పేషంట్ కేర్ ,సెక్యూరిటీ సిబ్బంది ముకుమ్మడిగా హాస్పటల్ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకలు.ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి అప్పులు కూడా దొరకక ఇంటిలో ఉన్న వస్తువులను తనకా పెట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఇంటి అద్దెకట్టలేక పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక నిత్యవసర వస్తువులు ఇచ్చే కిరాణాల్లో ఇవ్వకపోవడం వలన ఏమి చేయాలో పాలు పోని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా ఇదే విధానం కొనసాగినప్పటికీ ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం మార్పు లేకపోవడం వలన వారి జీవితాల అ గమ్య గోచరంగా మారినాయని విమర్శించారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు కరెక్ట్ గా ప్రతినెలా లక్షల లక్షలు జీతాలు పొందుతూ కార్మికుల సమస్యలు మాత్రం అసెంబ్లీలో చర్చించే తీరిక కూడా లేకపోవడ%శీ% చాలా దుర్మార్గమని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ మేము బ్రహ్మాండంగా ఆసుపత్రులకు నిధులు కేటాయిస్తున్నామని డాంబిగాలు పలుకుతున్నది తప్ప ఆచరణలో శూన్యమని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల జీతభత్యాల విషయంలో కలగజేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేయకపోతే ఈ నెల 15వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానికంగా ఉన్నటువంటి పి ఓ జిల్లా కలెక్టర్ చొరవ చూపి వీరి సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేసినారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ రామకృష్ణ కు వినతి పత్రం అందించారు. కార్మికుల ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం శివాజీ సిఐటియు నాయకులు అజయ్ కుమార్ రాఘవయ్య మరియు హాస్పటల్ కార్మిక సంఘ నాయకులు రమ, రమణమ్మ, కృష్ణ, నరేంద్ర, రమేష్ ,వరలక్ష్మి ,,అంజలి కుమారి ,బయమ్మ తదితరులు పాల్గొన్నారు

# క్షయ, కుష్టు వ్యాధులను నిర్మూలిద్దాం



**టేకులపల్లి ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి :** బొమ్మనపల్లి, జి కొత్త తండా పంచాయతీల్లోని మంగ్యా తండాలో క్షయ, కుష్టు వ్యాధులపై స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అవగాహన కల్పించడంతోపాటు స్క్రీనింగ్ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ కొరకు నమూనాలను సేకరించారు. వ్యాధి అనేది ఎవరికైనా రావచ్చని అవగాహనే ముఖ్యమని క్షయ, కుష్టు వ్యాధులు పూర్తిగా తగ్గడానికి మంచి చికిత్స అందుబాటులో ఉందని, ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన ఉచిత నిర్ధారణ, వ్యాధి పూర్తిగా తగ్గేంతవరకు ఖరీదైన ఉచిత మందులు ప్రభుత్వ సిబ్బంది ద్వారా అందజేయబడతాయని, ప్రాథమిక స్థాయిలోనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని వ్యాధి ఉంటే వెంటనే మందులు వాడటం వల్ల ఎటువంటి అంగవైకల్యం లేకుండా బయటపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ గోపి లాల్, డాక్టర్ మహమ్మద్ సుమయ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, ఇల్లందు టీబీ యూనిట్ అధికారి శంకర్, సూపర్వైజర్లు నాగుబండి వెంకటేశ్వర్లు, పోరండ్ల శ్రీనివాస్, కౌసల్య సింగ్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ హారిక, పంచాయతీ కార్యదర్శి శ్రీచైతన్య, ఏఎన్ఎంలు కమల, సుజాత, ఆశా కార్యకర్తలు తార, లక్ష్మి, వీరమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 06:** నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 6:** ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, ఇన్స్పెక్టర్లు సిహెచ్. శ్రీనివాసరావు, ప్రసాద రావు, ఏ ఎస్సై శ్రీనివాసరావు లు వున్నారు





### నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా

# ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్, టైటిల్ విజేత ఎవరు?

■ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!

**ఖమ్మం,06 ఫిబ్రవరి ( నవభూమి ):** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో! ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలొడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ




ఆరుగురు సరిగమప 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్టో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హెూరాహెూరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే!

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి

■ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం ఫిబ్రవరి 6 నవభూమి ప్రతినిధి:** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం పెరేడ్,క్రీడా మైదానంలో గురువారం జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించి యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్యం తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్, అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్‌తో ఆడాలని అన్నారు.పోలీసు అధికారులు,సిబ్బంది తమ తమ







శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి, మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హెూంగార్డ్స్ టీమ్, పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం, ఇల్లందు సబ్ డివిజన్ టీమ్‌ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు



# ట్రాక్టర్ కాలువలోకి దూసుకెళ్లి కౌలు రైతు మృతి

■ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన మరో ఇద్దరు



**కొణిజర్ల నవభూమి, ఫిబ్రవరి 6:-** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ సాగర్ కాలువలోకి దూసుకువెళ్లి కౌలు రైతు మృతి చెందాడు. ఈ దుర్ఘటన మండల పరిధిలోని పెద్ద గోపతి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తడికమళ్ళ రవి భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. తను కౌలుకు తీసుకున్న పొలానికి జనరేటరుతో నీళ్లు పెట్టేందుకు గ్రామానికి చెందిన తడికమళ్ళ కళ్యాణ్ మొండితోక విజయ్ అనే మరో ఇద్దరితో కలిసి ట్రాక్టర్ పై వెళుతున్నాడు. ఈ క్రమంలో బోనకల్ బ్రాంచ్ కెనాల్ పై వెళ్తున్న ట్రాక్టర్



ఒక్కసారిగా అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయ్ కళ్యాణ్ లు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. మొత్తానికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని తండ్రి మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేస్తే ఎలా చేస్తున్నారు. కాగా మృద్దేహాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మండల అధ్యక్షుడు తాత సుధాకర్ నాయకులు రచ్చ సత్యం యలనాటి భరత లక్ష్మణ్, అనుమోలు నాగేశ్వరావు, రాయల వెంకటేష్ ఆనందరావు వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

### సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



**ములకలపల్లి ఫిబ్రవరి 6 నవభూమి:** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు వేముకుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ గత ప్రభుత్వం మనఊరు మనబడి కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి ఏండ్లు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు కొన్ని పాఠశాలలో కనీసం త్రాగునీటికోసం విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, అనేక పాఠశాలకు నేటికీ ప్రహరీ గోడలు లేవని వర్షాకాలం వస్తే పాఠశాలలు చెరువులు తలపించేలా నీటితో వుంటున్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ పాఠశాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం వీరాస్వామి, దేవేందర్, రాఘవయ్య, రాజమ్మ, రాఘవమ్మ, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల వాహన తనిఖీల్లో పేలుడు పదార్థాల లభ్యం

### వ్యక్తిపై కేసు నమోదు



**ఏనుకూరు, నవభూమి,ఫిబ్రవరి** 6: పోలీసుల వాహన తనిఖీల్లో పేలుడు పదార్థాలు లభ్యమైన సంఘటన ఇది. ఎస్సై రఫీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏన్కూర్ లోని జన్నారం క్రాస్ రోడ్ వద్ద గురువారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పేలుడు పదార్థాలు లభిమయ్యాయి.మండల పరిధిలోని కొత్త మేడేపల్లి గ్రామానికి చెందిన కొరసం రమేష్ అనే వ్యక్తి పేలుడు పదార్థాలైన జిలిటన్ స్టిక్ డిటోనేటర్లు తన ద్విచక్ర వాహనంలో పెట్టుకుని గార్ల ఒడ్డు నుండి నుండి ఏన్కూరు వస్తుండగా అదే సమయంలో జన్నారం క్రాస్ రోడ్ వద్ద పోలీసుల తనిఖీలు పట్టుబడ్డాడు. దీంతో వాహనాన్ని తనిఖీ చేయగా తన ద్విచక్ర వాహనంలో పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. సదరు వ్యక్తిని పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా కొరసం రమేష్ చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి తన గ్రామమైన కొత్త మేడేపల్లి లో తనకు గంగరాజు అనే వ్యక్తికి గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయని గంగరాజు అనే వ్యక్తి ఆ గ్రామంలో పెద్దమనిషిగా చాలా ఇస్తూ అందరిని బెదిరిస్తున్నాడని దీంతో అతని ఎలాగైనా పోలీసుల కేసులు ఇరికించాలనే నెపంతో ఈ పేలుడు పదార్థాలు తీసుకొని వెళ్తున్నట్టు తెలిపాడు. గ్రామం వెళ్లి గంగరాజు ఇంట్లో పెట్టి ఎలాగైనా పోలీసులకు సమాచారం ఇచ్చి గంగరాజును పోలీసులకు పట్టించాలని పథకం వేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఈ పేలుడు పదార్థాలు తీసుకుని వెళుతుండగా పోలీసులకు దొరికినట్లు తెలిపారు. రమేష్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్ఐ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండయ్య సైదా రవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

■ మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 6:** పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ దావూద్, మండల బిఆర్ఎస్ నాయకులు పప్పుల రమణలతో పాటు పలు



బిఆర్ఎస్ కుటుంబాలు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆరెంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సుర్, షేక్ కరీం, షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్, మధు, షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి, షేక్ సుభాని తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టుతెలిపారు.

# రాష్ట్ర బహు జనుల లెక్క దేశానికే వెలుగు చుక్క

■ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన

■ చారిత్రకాత్మక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు

■ రాజకీయ అక్కసుతోనే బిజెపి బిఆర్ఎస్ పార్టీల విమర్శలు

■ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు





**జూలురుపాడు,ఫిబ్రవరి 06 (నవభూమి ప్రతినిధి)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సామాజిక,విద్య,ఆర్థిక,ఉపాధి,రాజకీయ కులగణన దేశంలోనే ఒక చారిత్రాత్మకమైనదని,దేశానికి మార్గదర్శిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు ప్రకటించారు.రాష్ట్ర బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలో ముఖ్య మంత్రి తో పాటు మంత్రుల చిత్ర పటానికి బిసి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బి సి డిక్లేరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ జనాభా గణాంకాలపై కుల గణన చేసి అసెంబ్లీలో ఆమోదింప చేయటం బహు జనుల అదృష్టమని అన్నారు. అదే సందర్భంలో రాజకీయ పదవులలో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిటం ముదావాహమని అన్నారు.బీసీ లందరికీ సమాజంలో సముచితమైన స్థానం కల్పించిన కాంగ్రెస్ కు రాబోయే రోజులలో బి సి లంతా ఐక్యమై కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సాయి, ఓబీసీ కొత్త గూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు గౌస్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉస్మాన్, పాల్వంచ మండల అధ్యక్షులు కట్టా సోమయ్య, జూలూరుపాడు మండల అధ్యక్షులు రామకృష్ణ, చంద్రుగొండ మండల అధ్యక్షులు శివ,ఓబీసీ నాయకులు మెంతులు కృష్ణ,ఓరుగంటి శీను,బీరెల్లి భద్రం,సంగు యాలాద్రి తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక తెలుగు కవిత్వ అద్భుత ప్రక్రియ 'హైకూ'

# ప్రముఖ కవి కొంపెల్లి రామయ్య (యామిని తేజశ్రీ)

**పెరుమాళ్ళపల్లి రమేష్ బాబు**

**ఖమ్మం, నవభూమి, ఫిబ్రవరి 6:** ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియలలో 'హైకూ' ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ 'హైకూ' రచనా ప్రక్రియ పట్ల పలువురు కవులు చూపుతున్న ఆసక్తి, ఆప్రక్రియపై తనకున్న అనుభవం, అభిప్రాయాలను వ్యాసకర్త, కవి, రచయిత, విశ్లేషకుడు, ఆంగ్ల ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య 'నవభూమి'తో పంచుకున్నారు.

'హైకూ' అనునది ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ. జపనీ సాహిత్యంలో విశేష ఆదరణ పొందిన ఈ ప్రక్రియ తెలుగులోకి దిగుమతి అయినది.

**నిర్మాణం:**

హైకూలు మూడు పాదాలతో పదిహేడు అక్షరాలు కలిగిన త్రిపద. మొదటి పాదంలో ఐదు, రెండవ పాదంలో ఏడు, మూడవ పాదంలో ఐదు చొప్పున అక్షరాలు ఉంటాయి.

**ప్రత్యేకత :**

సాధారణ విషయాలతో అద్భుతాన్ని చూపగల ప్రక్రియ. ఏ ఆలోచన చేయకుండా ఒక దృశ్యాన్నో, ఒక సంఘటననో కవి మెరుపు వేగంతో చెప్పే ప్రక్రియ. మానవతాత్మని, భూమ్యాకాశాల్ని, వెలుగు నిడల్ని ఒకే స్నాప్ షాట్లో పట్టే ప్రక్రియ అంటారు ప్రముఖ సాహితీ కారులు వాడ్రేవు చిన వీర భద్రుడు. కొలనులోకి రాయి విసిరితే వృత్తాలు వ్యాపించినట్లు హైకూ పాఠకునిలో ఆలోచన తరంగాలను సృష్టిస్తుంది.

**తెలుగు హైకూ -చరిత్ర :**

తెలుగు హైకూ -ఒక పరిశీలన పేరుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి  కవి బహుగ్రంధ కర్త, అధ్యాపకులు, పాత్రికేయులు సత్యశ్రీనివాసు  2006 నవంబర్ లో తన సిద్ధాంత గ్రంధం సమర్పించి 2007 లో డాక్టరేట్ పట్టా పొందారు. హైకూ సాహిత్యానికి సంబంధించి ఇదే తొట్ట తొలి పరిశోధన రచన.

తెలుగులో హైకూ ను పరిచయం చేసింది మాత్రం ఇస్మాయిల్ కవి. 1991 లో పెన్నా శివ రామకృష్ణ"రహస్య ద్వారం " పేరుతో తొలి తెలుగు హైకూ కవిత్వ సంపుటినీ తీసుకొచ్చారు. "చినుకుల  చిత్రాలు "(2000),2003లో "రాలిన పూలు "ర్యాలీ ప్రసాద్ ప్రచురించారు. పెన్నా శివ రామ కృష్ణ 2006 లో రెండు హైకూ సంకలనాలను కూడా ప్రచురించాడు. ప్రపంచంలోని, భారత దేశం లోని వివిధ భాషలలో వచ్చిన కొన్ని హైకూ లను తెలుగు లోకి అనువదించి "దేశ దేశాల హైకూ "అనే మరో అనువాద గ్రంధం 2009 పాలపిట్ట బుక్స్ వారిచే ప్రచురించారు."ప్రపంచ వ్యాప్త కవిత ప్రక్రియ హైకూ ", "హైకూ స్వరూప స్వభావాలు " అనే శీర్షికలతో పెన్నా రామకృష్ణ రాసిన రెండు వ్యాసాలు కూడా రెండు దేశాల హైకూ పుస్తకంలో ప్రచురించబడ్డాయి. 1994 లో గాలి నాసరరెడ్డి జపాన్ హైకూ లను తెలుగు లోకి అనువదించారు.ప్రస్తుతం తలతోటి  పృధ్విరాజ్ "ఇండియన్ హైకూ క్లబ్ "ని స్థాపించి ఈ ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించి విరివిగా రాస్తున్నారు. హైకూ సంకలనాలు, అవార్డు లు ప్రధానం చేస్తున్నారు. బి వి వి ప్రసాద్, ర్యాలీ ప్రసాద్, లలితానంద ప్రసాద్, వేంకట రావు, హైకూ వరలక్ష్మి మొదలగు తెలుగు కవులు హైకులు రాస్తున్నారు.

తెలుగు హైకూ గురించిన మొట్టమొదటి విమర్శన గ్రంధం "తెలుగులో హైకూ కవిత్వం -అనుశీలన ఒక పరామర్శ "1992 లో వచ్చింది. రచయిత మాకినీడు సూర్య భాస్కర్ దీనికి పీఠికను డా. అద్దేపల్లి రామమోహన రావు రాసారు. హైకూ పరిశోధకులకు ఈ పుస్తకం ఎంతో ఉపకారంగా ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ ఆచార్యులు మేడేపల్లి రవికుమార్ పేర్కొన్నారు.

1990 లో హైకూ ప్రక్రియ ప్రాధాన్యత పొందడంలో అద్దేపల్లి వారిది ప్రధాన పాత్ర. హైకూ పై వీరి వ్యాసాలు హైకూ ఆ కవిత ప్రక్రియ రూపం ను విశ్లేషణ కు ఉపయోగ పడుతుంది.

ఇక్కడ తొలి హైకూ లను పరిశీలిస్తే జపాన్ ప్రక్రియలో మొదలైన హైకూ కవితా ప్రక్రియ నేరుగా తెలుగు లోకి రాలేదు. అది తెలుగు లోకి ఇంగ్లీష్ అవసరాల ద్వారా దిగుమతి అయ్యింది. హైకులో తక్కువ అక్షరాలు ఉండడం వల్ల ఒక్క వ్యర్థ పదం కూడా ఉండడానికి వీలు లేదు. సాధారణంగా హైకూ లలో ఏదైనా ఒక దృశ్యంకి సంబంధించి ఉంటుంది.

హైకూ లక్షణాలను పూర్తిగా పాటించుటకు తెలుగులో వీలు పడదు. కారణం జపాన్లో లాగా మనకు అక్షరాల సంఖ్య పరిమితి కాదు. అలాగే జపాన్ లో సర్వనామం ప్రత్యేకంగా ఉండదు.ఏకవచనం, బహువచనం కు తేడా ఉండదు. అయితే హైకూ లను ఉన్న పరిధిలో అందంగా చెప్ప వచ్చు. ప్రాసలతో అందంగా మలచవచ్చు.హైకూ లను ఎక్కువగా ఆదరించిన కవి ఇస్మాయిల్. తెలుగులో మొట్ట మొదటగా హైకూ సంపుటిగా వెలువడింది మాత్రం 1991లో. ఆ రచన పెన్నా శివ రామకృష్ణ "రహస్య ద్వారం ". పెన్నా తరువాత "దృశ్యా దృశ్యం" 1995 లో బి వి వి ప్రసాద్, "కప్పల శబ్దం "1997లో ఇస్మాయిల్ వంటి వారు వరుసగా కవితా సంపుటిలు తీసుక రావడం జరిగింది. అయితే అంతకు ముందే ఇస్మాయిల్ అనువాద కవితలు కంజీరా అను సంపుటిలో1994లో ప్రచురితం అయినవి.ఇప్పటి వరకు నూటయాభై పైగా సంపుటాలు  వచ్చాయి.

**హైకూ శిల్ప నిర్మాణం :**

హైకూ శిల్పంలో ఒక తాత్వికత, భావ స్పర్శ, ప్రాకృతిక ప్రేరణ, దృశ్యచిత్రణ, అనుభూతి గాఢత అనేవి గర్భీకరించుకొని ఉంటాయి. ఇవి హైకూ శిల్పాన్ని కొత్త దనం తో ఆకర్షణీయంగా మలచడం లో తోడుపడుతాయి. ఇవన్నీ హైకూ శిల్పంలో ముడిసరుకులుగా ఉంటాయి. వీటి మనోహరమైన సమ్మేళనత్వములో ఈ అందమైన హైకూ శిల్పం ఏర్పడి పాఠకుల దృష్టిని వారి మనసులను కొల్లగొడుతుంది.

**జైన్ బౌద్ధ తాత్విక భూమిక :**

హైకూ పుట్టుకకు కారణం జైన్ బౌద్ధం. ఇది హైకూ నిర్మాణం లో అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. జైన్ అంటే సంస్కృతంలో ధ్యానం అని అర్థం. భారత దేశానికి చెందిన బౌద్ధ మతంలో ధ్యానం ద్వారా ఆరాధించడం ఒక శాఖగా ఉండేది. భారత దేశంలో ఈ విధానానికి చెందిన బోధి ధర్ముడు అనే బౌద్ధ మతావలంబి వివిధ దేశాలు తిరిగి ఈ విధానాన్ని ప్రచారం చేసాడు. ముఖ్యంగా జపాన్ లో ఈ ధ్యాన విధానం ఎక్కువ ప్రభావానికి వచ్చి ఆ క్రమంలోనే హైకూ పుట్టుకకు కారణం అయ్యింది.

**ఉదాహరణలు :**

"అంతా నిశ్శబ్దం బావిలోకి చూశాను
లోతైనా నిశ్శబ్దం "-బి వి వి ప్రసాద్
"చెప్పరిస్తుంది కాలం జీవితాలను
నింగి శశిని "-డా. తలతోటి పృద్విరాజ్

పై కవితలలో తాత్వికతతో కూడిన అభి వ్యక్తికరణ నిక్షిప్తమైనది.

"తన కఫను
తానే అల్లుకుంటుంది
ఏకాకి నిప్పు కణిక " ఈ హైకూలో  నిప్పు కణికను తాత్విక భావజాలంలో చూడడం గమనించ వచ్చు. హైకూ తాత్విక నేపథ్యానికే కాదు హైకూ లోని నిక్షిప్తతకు కూడా బౌద్ధమే కారణం అని చెప్పవచ్చు.

**ప్రాకృతిక ప్రేరణ :**

హైకూ రచనకు ప్రకృతి ప్రేరణ ప్రాకృతిక నేపథ్యం ప్రధాన ఆధార భూమికగా నిలుస్తుంది.హైకులోని ప్రకృతి పూర్తి స్వాభావికమైనది. ఇందులో ఊహలు, అందాలు వర్ణనలు ఉండవు. భౌతిక ప్రపంచాల తాలుకు ఉనికి ఉంటుంది. ఈ ఉనికిలో కవి పాఠకుల స్థానం అనుభవం ఉంటుంది.

**ఉదాహరణలు :**



"వెన్నెల్లో ఏటి పళ్ళాన్ని
మూతితో జరుపుతుంది
గుర్రం "-పెన్నా రామ కృష్ణ

కళ్ళముందు శరీరాన్ని తాకేవి పూర్తిగా భౌతిక ప్రపంచం తాలూకు వస్తువులే. ఇవే ఆలోచన ప్రపంచ ద్వారాలలో తెరిచి ఒక తాత్విక భావనా ప్రపంచాన్ని సృష్టిస్తాయి.

"ఇలా వచ్చి అలా వెళ్ళింది
సీతకోక చిలక గదిలోని
శూన్యాన్ని తెలిపి "-పెన్నా రామకృష్ణ

అన్నప్పుడు కేవలం సీతాకోక చిలక గదిలోకి వచ్చి వెళ్లడం ఒకటే దృశ్యం కానీ అది హైకూ లో ఒదిగినపుడు ఒంటరి తనం తాలూకు ఆలోచనను కలుగ చేస్తుంది.  భౌతిక ప్రపంచం లోని ప్రతి సన్నివేశం నుండి కవిత్వాన్ని స్పృశించ గల ప్రక్రియలలో హైకూ కళ్ళకు కనిపించే ప్రకృతి లోని విషయాలు మంచి దృశ్య చిత్రణలో హైకూ లుగా మారుతాయి. ఆ దృశ్యాల తాలూకు అక్షరాలు హైకులు.

**స్థలం,కాలం, విషయాల సంయోజనం :**

హైకూ ల రచనలో స్థలం, కాలం, విషయం అనేవి ప్రాధాన్యత వహిస్తాయి. ఈ మూడు అంశాల సమ్మేళనం సమర్ధవంతమైన హైకూ అవుతుంది.

**ఉదాహరణలు :**

'గాజు కవచంలో దీపం ప్రదక్షణ చేస్తూ శలభం"-పెన్నేటి శివ రామ కృష్ణ
ఇందులో ప్రపంచం మన చుట్టూ ఉన్నదే. నిత్యం జీవితంలో ఎదురయ్యేదే.
"బట్టల దండెం ఇంటిలో వెలిసింది ముసురు "-డా. తలతోటి పృద్విరాజ్
ఇందులో స్థలం, ఇల్లు లోపలి భాగం, విషయం బట్టల దండెం, కాలం వర్షాకాలం మూడింటి కలయిక తో ఏర్పడిన సంపూర్ణ హైకూ ఇది. ఇలా స్థలం, కాలం, విషయం అనేవి హైకులో సహజ సిద్ధంగా సంయోజంప బడాలి. వీటి వల్ల హైకూ పూర్తిగా అర్థవంతం అవుతుంది.

**సంప్రదాయ హైకూ-ఉదాహరణ :**

"సమీక్షకుడు పచ్చిపాల మీగడ
వెతికే అత్త "-పెన్నా శివ రామ కృష్ణ

**ఆధునిక హైకూ -ఉదాహరణ :**

" వాగు ప్రవాహానికి అన్నీ కొట్టుకు పోతున్నాయి
చంద్రుడు తప్పించి "-డా.తలతోటి పృద్వి రాజ్

**ఈ తరహాలో  కొన్ని హైకులు :**

"నల్ల మబ్బులు లండన్ మూల మూలల్లో పొమ్మంటున్నాయి """రంగు రంగుల్లో మధ్య జేగురు రంగు కలల వర్షం " "వీపింగ్ విల్లో ప్రొద్దు అందాల రాశి రాత్రి దెయ్యాల మర్రి """హంతకులకు స్వర్గం ఎవడు ఇస్తాడో చెప్పింది ఎవరో?

**వ్యాస కర్త :**
**కొంపెల్లి రామయ్య (యామిని తేజశ్రీ )ఖమ్మం**
**కవి, రచయిత, విశ్లేషకుడు,ఆంగ్ల ఉపాధ్యాయుడు**
**చరవాణి :7032504646**

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఎంపిక శిబిరాలు

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహణ**

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 06:** జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుటకు ప్రత్యేక ఎంపిక శిబిరాలను ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 10న ఖమ్మం ఎన్.ఎస్.పి. క్యాంప్ రోడ్డులోని రోటరీ క్లబ్ లో, ఫిబ్రవరి 11న సత్తుపల్లి లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఫిబ్రవరి 12న మధిర రైతు వేదికలో, ఫిబ్రవరి 13న వైరా రైతు వేదికలో, ఫిబ్రవరి 14న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం గురువైగూడెం రోడ్డు కూసుమంచి రైతు వేదికలో ప్రత్యేక ఎంపిక శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక ఎంపిక శిబిరాలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని అన్నారు. వయోవృద్ధులకు చేతి కర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, అలాగే శారీరక దివ్యాంగులకు అవసరమగు చార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్, కాలిపర్, కృత్రిమ అవయవాలు అలింకో సంస్థ నిపుణుల సహకారంతో అర్హులకు అందజేయడం కోసం ఎంపిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 16 సంవత్సరాలు పైబడి 80 శాతం వైకల్యం ఉన్నవారు, వయో వృద్ధులు సంవత్సర ఆదాయం లక్షా 80 వేలు, శారీరక దివ్యాంగులు 2 లక్షల



70 వేలు ఆదాయం మించకుండా ఉండాలని, శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బి.పి.ఎల్. రేషన్ కార్డు, వైకల్యం ధృవీకరణ పత్రం వెంట తీసుకొని రావాలని, అర్హత వైకల్యం గల దివ్యాంగులు మాత్రమే హాజరు కావాలని, అర్హత లేని శారీరక దివ్యాంగులు, ఇతర కేటగిరి దివ్యాంగులు వచ్చి క్యాంపు వద్ద ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## పేదింటి ఆడపడుచుకు పుస్తె మట్టేలు అందజేసిన పరంజ్యోతి



**చేగుంట, ఫిబ్రవరి 6, నవభూమి-** చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎల్లవ్వ,బాలయ్యల కూతురు ప్రమీల వివాహానికి వాసవి క్లబ్ జోన్ చైర్మన్, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పుస్తె మట్టెలు,పెండ్లి చీర అందజేసారు. ఈ సందర్భంగా ప్రమీల కుటుంబ సభ్యులు పరంజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు చేగుంట సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు,రాజు, చౌదరి శ్రీనివాస్, మాజీ వాట్సఅప్ లో కట్ట శ్రీనివాస్,బెదరమైన స్వామి, మఠం శ్రీశైలం, దొడ్ల రంగయ్య,కొమ్ము ఎల్లం,బెదరమైన సురేష్. చౌదరి రఘురాములు. గడీల యాదగిరి. బెదరమైన ప్రసాద్. కుమ్మరి శ్రీకాంత్. గుండమైన నవీన్ . బెదరమైన నర్సింలు. నీల రాములు గుర్రాల వంశీ. తిప్రమైన మహేష్. బోయిని రాజు. గుండమైన నరసయ్య. ఎగ్గడి కుమార్. వంగ శ్రీధర్. నీల నవీన్. మొల్క శ్రీను. నీలాంజనేయులు. షేర్ పల్లి స్వామి. నీల నవీన్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు

## స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**మందమర్రి-నవభూమి-** స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక అన్నపూర్ణ టిఫిన్ సెంటర్లో హెూటల్ యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.నాలుగు సీసీ కెమెరాలలో రెండు సీసీ కెమెరాలు రహదారిని కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసినందుకు గాను ఎస్ఐ రాజశేఖర్ టిఫిన్ సెంటర్ యాజమాని అభినందించి సన్మానించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు తమ స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. వ్యక్తిగత సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న క్రమంలో, కనీసం ఒక్క కెమెరా అయినా బయట ప్రదేశాన్ని, రోడ్డును కవర్ చేసే విధంగా ఉండాలని ప్రజలను కోరారు.

## మార్కెట్ 5 రోజులు కొనుగోలు జరిగేలా ఐదు రోజులకు పొడిగింపు

**వికారాబాద్ నవభూమి-** వికారాబాద్ మార్కెట్ లో ఇక నుండి రెండు రోజులు కోగొనుగోలు చేసే మార్కెట్ ఐదు రోజులు కొనుగోలు జెరిగేలా ఐదు రోజులకు పొడిగించటం జరిగింది. మంగవరం అదివారం వదిలి పెట్టి మిగిత ఐదు రోజులు ధాన్యం కొనుగోలు జరుగుతుంది అనీ వికారాబాద్ గ్రీన్ మారచెంట్ అసోషియేషన్ అధ్యక్షులు లిచిగుల పల్లి రమేష్ కుమార్లి మార్కెట్ సెక్రెటరీ లిపసియోదిన్లి తెలిపారు గురువారం వికారాబాద్ మార్కెట్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇనాం ద్వారా ఐదు రోజుల పాటు కొనుగులు చెప్పటటం జెరుగుతుంది అన్నారు రైతులు ఇ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకొని గిట్టు బాటు ధరలు పొందాలి అన్నారు



# కాచిరాజుగూడెంలో అక్రమ ఓట్లు నమోదు చేస్తున్న బీఎల్ఓలు

- అఖిల పక్షం ఆధ్వర్యంలో ధర్నా
- అక్రమ ఓట్లు తొలగించి, బీఎల్ఓ లపై చర్యలు తీసుకోవాలి
- సీపీఎం డిమాండ్





**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 6:** మండలంలోని కాచిరాజుగూడెం గ్రామంలో బూత్ లెవల్ ఆఫీసర్లు(బీఎల్ఓ) అక్రమ ఓట్లు నమోదు చేస్తూ ఒక పార్టీకి కొమ్ముకాస్తూ గ్రామంతో ఎటువంటి సంబంధం లేనివారికి ఓటు హక్కు కల్పిస్తూన్నారని సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకులు పొన్నం వెంకటరమణ విమర్శించారు. బీఎల్ఓ ఆగడాలను అరికట్టాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఖమ్మం రూరల్ తహశీల్దార్ రాంప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటరమణ మాట్లాడారు. కాచిరాజుగూడెం గ్రామంలో బీఎల్వోలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ఒక పార్టీకి కొమ్ముకాస్తూ స్థానికంగా నివాసం లేని వారికి, ఊరుతో ఎటువంటి సంబంధం లేని వారికి ఓట్లు నమోదు చేయడం హేయమైన చర్య అన్నారు. ఎటువంటి పక్షపాతం లేకుండా గ్రామంలో ఉండే వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించాలని, సంబంధం లేని వ్యక్తులకు గ్రామంలో ఓటు హక్కు కల్పిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పదేళ్ల క్రితం పెళ్లి అయిపోయిన వారికి, ఊరుతో ఎటువంటి సంబంధం లేని వారికి, ఓట్లు నమోదు చేస్తూ ఒక పార్టీకి సహకరిస్తున్నారని విమర్శించారు. బీఎల్ఓ లను వెంటనే విధుల నుంచి తొలగించి, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగఓట్లను తొలగించాలని తహసీల్దార్ రాం ప్రసాద్, ఎలక్షన్ డీటీ రవీందర్ లను కోరారు. సానుకూలంగా స్పందించిన అధికారులు విచారణ చేస్తామని, నకిలీ ఓట్లను తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం మురళి, పొన్నం భాస్కరరావు, ఏలూరు నాగేశ్వరరావు, షేక్.సైదులు, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు మహంకాళి ఉప్పలయ్య, తోట అప్పారావు, రవి, టిఆర్ఎస్ నాయకులు చావిడి లింగేశ్వరరావు, మండల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేమెంతో మాకంటే వాటా

- బీసీల రాజ్యాధికారం కోసం మా పోరాటం
- కటకం నరసింహారావు మన ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన ఆలోచన పద్మశాలి ఆధ్వర్యంలో, ఫిబ్రవరి 01-02-2025 నుండి 09-02-2025 వరకు, జరిగే వివిధ కుల సంఘుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగాలి, ఈరోజు నాగోల్ లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయలో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన చపద్మశాలి బికులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో, సభా అధ్యక్షులు, తడక యాదగిరి నర్సింగరావు మాట్లాడుతూ బీసీలు అంతా ఏకమైతేనే రాజ్యాధికారం సాధించవచ్చని ఈ సందర్భంగా అన్నారు బీసీలకు దక్కాల్సిన పొలాలు అగ్రకులాలు అస్తగతం చేసుకుంటున్నాయి అని అన్నారు రాజ్యాధికారం రావాలంటే స్థానిక సంస్థలలో గ్రామస్థాయిలలో మున్సిపాలిటీలలో జనరల్ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించినప్పుడు బీసీలకు రాజ్యాధికారం సులువు అవుతుంది అని ఈ సందర్భంగా అన్నారు సబ్బండ కులాల ఐక్యతే బీసీల రాజ్యాధికారం అని అన్నారు 56% ఉన్న బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వని అగ్రకులాల ప్రధాన పార్టీలు రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెందక తప్పదని బీసీ వర్గాలు తెలియజేశాయి ఈ కార్యక్రమంలో నక్క కాశినాథ్ సిలివేరు కాశినాథ్ , దొంత ఆనందం , గాజుల శ్రీహరి , బాసబత్తిని రాజేశం , పెండం లక్ష్మణ్ , సీనియర్ అడ్వొకేట్ బూర శంకర్ , డాక్టర్ గుర్రం నర్సింహా నేత , తీరాందాస్ యాదగిరేంద్ర , ఏలే పురేందర్ , గుండేటి శ్రీధర్ , మాకా సత్యనారాయణ వడ్డేపల్లి శ్రీధర్ గారు, వడ్డేపల్లి రామకృష్ణ , చెరుకు స్వామి కోమటి సత్యనారాయణగారు, పుట్ట పాండురంగయ్య , చిక్క చందు గారు, కటకం సుభాష్ , శేఖర్ (ప్రజాశక్తి) బాలెన్ నరసింహ గారు, ప్రేమ్ సాగర్ , బిక్క శ్రీనివాస్ , మరియు పద్మశాలి కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు పాల్గొనడం జరిగింది. లిపద్మశాలి (నేత), కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం

**నాగారం,ఫిబ్రవరి6,(నవభూమి న్యూస్):** అక్రమ కట్టడాలపై నాగారం మున్సిపల్ అధికారుల ఉక్కు పాదం మోపారు. గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై గత పది రోజులుగా వస్తున్న వార్త కథనాలకు స్పందించిన కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారిణి మాట్లాడుతూ నాగారం మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాల గుర్తించి, కమిషనర్ ఆదేశాలతో నాగారం టి పి ఎస్ శ్రీదేవి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను కూలగొట్టడం జరిగింది. ఇందులోని భాగంగా నాగారం మెయిన్ రోడ్డున గల బాలాజీ స్వీట్ హౌస్ పైన నిర్మించిన 2 అండ్ 3వ అంతస్తులను,రాంపల్లి లోని రిక్విల్ ఫోర్డ్ స్కూల్ కమాన్ మెయిన్ రోడ్డు వద్ద గల సెల్లార్ ప్లస్ మొదటి అంతస్థులను,రాంపల్లిలోని లక్ష్మి నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన రేకుల షెడ్డును,రాంపల్లిలోని శ్రీనగర్ లోని షెడ్డును నేలమట్టం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాణదారులు, రెసిడెన్సియల్ నిర్మాణములకు టి జి బి పాస్ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని, కమర్షియల్ నిర్మాణాలకు హెచ్ ఎం డి ఎ నుండి అనుమతులు పొంది నిబంధనల ప్రకారమే నిర్మాణములు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినచో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని స్థానిక కమిషనర్ హెచ్చరించారు



